

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 02-07-2026 | సంపుటి - 29 | సంచిక -40 | రూ : 4 | పేజీలు: 8


## మీ.. మా..
# పాలనపై చర్చకు సిద్ధం

- సమయం, స్థలం చెబితే నేనే వస్తా
- మీ వైఫల్యాలను నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకొంటా..
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



హైదరాబాద్: రెండున్నరేళ్ల కాంగ్రెస్.. పదేళ్ల భారాస పాలనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బహిరంగ చర్చకు తాను సిద్ధమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టంచేశారు. రైతన్నల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, అన్ని రంగాల్లో కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చిద్దామన్నారు. సమయం, స్థలం ముఖ్యమంత్రి చెబితే తానే అక్కడికి వస్తానని చెప్పారు. తన సవాల్‌ను సీఎం స్వీకరించాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించలేకపోతే అక్కడికక్కడే పదవికి రాజీనామా చేసి.. రాజకీయాల నుంచి తప్పుకొంటానని కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడుతూ.. తెలంగాణ పరువు తీస్తున్నారని, ఇప్పటికైనా ఆ ధోరణికి స్వస్తి పలకాలన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద తదితరులతో కలిసి బుధవారం కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### మెట్రో భూములపై కన్ను

"కేసీఆర్ హయాంలో పంటలు, ఆదాయం, సాగునీరు.. ఇలా అన్నింట్లోనూ తెలంగాణ రెట్టింపునకు మించి అభివృద్ధి సాధించింది. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఇచ్చినట్లు ఒక్క ప్రాజెక్టు ఇవ్వకున్నా.. అదనంగా ఒక్క రూపాయి కేటాయించకున్నా.. భారాస హయాంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాం. ఇంతటి ధనిక రాష్ట్రం గురించి సీఎం ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలి. తెలంగాణ అప్పులు రూ.2.75 లక్షల కోట్లు మాత్రమేనని కేంద్రం స్పష్టంగా చెప్పినా.. రేవంత్‌రెడ్డి పదే పదే అప్పులు, మిత్తిలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతుభరోసా ఇవ్వకుండా.. సంపూర్ణ రుణమాఫీ చేయకుండా.. కౌలు రైతులు, రైతుకూలీలకు ఆర్థిక సాయం చేయకుండా.. ఇప్పటికే రాష్ట్రంలోని అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.13 తరువాయి 2లో

# పన్ను వసూళ్లపై నిఘా



- ఎగవేతలు, మోసాలు అరికట్టేందుకు ఛేజింగ్ సెల్
- పెండింగ్ ప్రాజెక్టులు, పనుల పూర్తికి శాఖలవారీ బడ్జెట్
- రాష్ట ఆదాయ సమీకరణ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పన్నుల వసూళ్లలో మోసాలు, ఎగవేతలను అరికట్టి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఛేజింగ్ సెల్ పేరుతో ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 'రాష్ట్ర బడ్జెట్ లక్ష్యాలను సాధించడానికి ఆదాయ సమీకరణపై కచ్చితత్వంతో కూడిన కార్యాచరణ అవసరం. ప్రభుత్వం శాసనసభలో ప్రతిపాదించే బడ్జెట్ ఊహాజనితం కాదన్న విషయం గుర్తుపెట్టుకోండి' అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదాయ సమీకరణపై బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదాయ పెంపు విషయంలో ముఖ్యమంత్రి.. అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. "హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించండి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్‌తో పాటు ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలను పూర్తిగా అరికట్టాలి. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో అన్నిశాఖలూ నిర్లక్ష్యం వీడాల్సిందే.శాఖలవారీగా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోండి. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు శాఖలవారీగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి. భూసేకరణకు మొదటి ప్రాధాన్యం ఇవ్వండి. శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### అక్రమాలను అరికట్టేందుకు...

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అక్రమాల నియంత్రణకు చేపట్టిన చర్యలతో జీఎస్టీ వసూళ్లు పెరిగాయని ఈ శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. ఇలా ఏయే శాఖలలో తరువాయి 2లో



## ఇందిరమ్మ జీవిత బీమా ఏదీ?

- నామినీల పేర్లూ సేకరించలే..
- కొత్త ఆసరా పింఛన్లూ లేవు
- 1.44 లక్షల మంది విద్యార్థులకే అల్పాహారం
- జూన్ 2 గడిచి నెలైనా ఇంకా గడపతొక్కని కొత్త పథకాలు
- నేటి క్యాబినెట్‌లో చర్చకు వచ్చేనా?

2లో

## చర్చకు మీ మాజీ మంత్రులొస్తే..
# మేమూ సిద్ధమే



# ప్రపంచ శాంతికి భారత్ కృషి



- ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసిన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్
- బ్రిక్స్ వంటి వేదికలపై సహకారాన్ని విస్తరించుకోవడంపై ఇరు నేతల చర్చ
- చారిత్రక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయం
- పశ్చిమాసియాలో తాజా పరిణామాలపై ఇరు దేశాధినేతల అభిప్రాయ మార్పిడి

న్యూఢిల్లీ/టెహ్రాన్: ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, సహకారాన్ని పెంపొందించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న విశేష కృషిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రశంసించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిపిన టెలిఫోన్ సంభాషణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని తరువాయి 2లో



2లో

## ఒప్పందాన్ని గౌరవించండి
# భారత్‌కు పాక్ సూచన

- పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో
- ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేయలేరన్న పాక్ ఉప ప్రధాని
- ఉగ్రవాదాన్ని ఆపితేనే ఒప్పందం పునరుద్ధరణ అని స్పష్టం చేసిన భారత్

## ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్
# ధీరజ్ సేథ్ బాధ్యతలు



- జనరల్ ఉపేంద్ర ద్వివేది నుంచి ధీరజ్ సేథ్ బాధ్యతల స్వీకరణ
- 'విజయ్' నినాదంతో తన ప్రాధాన్యతలను ప్రకటించిన కొత్త చీఫ్
- దేశ రక్షణకు సైన్యం ఎల్లప్పుడూ సిద్ధమని హామీ

2లో



## రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో
# పీఎం/సీఎం తొలగింపు బిల్లు?

- పీఎం, సీఎంల పదవులపై 130వ రాజ్యాంగ సవరణ బిల్లు వచ్చే అవకాశం
- 30 రోజులకు పైగా అరెస్టులో ఉంటే పదవి రద్దు చేయాలని ప్రతిపాదన
- జేపీసీ నివేదిక తర్వాత వర్షాకాల సమావేశాల్లో బిల్లు వచ్చే అవకాశం
- రాజ్యాంగ సవరణకు ప్రత్యేక మెజారిటీ అవసరం
- ప్రాంతీయ పార్టీల మద్దతు బిల్లు భవితవ్యాన్ని నిర్ణయించే అవకాశం

2లో

## జూన్‌లో జీఎస్టీ వసూళ్ల జోరు..
# రూ.1.94 లక్షల కోట్లు దాటిన ఆదాయం



- గతేడాది ఇదే నెలతో పోలిస్తే 13.9 శాతం వృద్ధి నమోదు
- దిగుమతులపై జీఎస్టీ రాబడి 34.6 శాతం పెరగడమే ప్రధాన కారణం
- ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.6.31 లక్షల కోట్లు దాటిన మొత్తం వసూళ్లు

2లో

## నయారా ఎనర్జీ కీలక నిర్ణయం..
# పెట్రోల్, డీజిల్ ధరల్లో కోత



# ఒప్పందాన్ని గౌరవించండి.. భారత్‌కు పాక్ సూచన

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. "సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు" అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాదించారు. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

# పన్ను వసూళ్లపై నిఘా

(మొదటిపేజీ తరువాయి)

**అక్రమాలను అరికట్టేందుకు...**

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అక్రమాల నియంత్రణకు చేపట్టిన చర్యలతో జీఎస్టీ వసూళ్లు పెరిగాయని ఈ శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. ఇలా ఏయే శాఖలలో లీకేజీలు ఉన్నాయి, వాటిని పూర్తిగా అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపైనా ఉన్నతాధికారులతో మంత్రులు చర్చించారు. వాణిజ్యపన్నులతో పాటు గనులపైనా దృష్టి పెడితే మరింత ఆదాయం వస్తుందని అంచనా వేశారు. తొలుత ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన భట్టి, ఉత్తమ్, జూపల్లి ఉన్నతాధికారులతో సమావేశమై పన్నుల వసూళ్లు, ఇతర మార్గాల్లో ఆదాయం పెంపునకు తీసుకున్న చర్యలపై చర్చించినట్లు సమాచారం. హిల్ట్ పాలసీని పక్కాగా అమలుచేస్తే నగరానికి పరిశ్రమల కాలుష్యం తగ్గడమే కాకుండా, ఆదాయం సమకూరుతుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. జూన్‌తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(202627) మొదటి త్రైమాసికం పూర్తయినందున శాఖలవారీగా బడ్జెట్ కేటాయింపుల ప్రకారం నిధుల విడుదల, వ్యయంపైనా సమీక్షించారు. త్రైమాసిక లక్ష్యాలకు అనుగుణంగా సాధించిన ఆదాయం, మిగిలిన 9 నెలల్లో రావాల్సిన నిధులపైనా చర్చించారు.

# చర్చకు మీ మాజీ మంత్రులొస్తే.. మేమూ సిద్ధమే

* **ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సవాల్‌కు పొన్నం స్పందన**

హైదరాబాద్: సంక్షేమ శాఖలపై ఆరోపణలు చేస్తున్న భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ''ప్రవీణ్‌కుమార్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం. చట్టసభకు ఎన్నికైన శాసనసభ్యులుగా ఉన్న మీ పార్టీ మాజీ మంత్రులు చర్చకు వస్తే.. మేమూ ప్రెస్‌క్లబ్ వేదికగా చర్చిండానికి సిద్ధం. లేదంటే ప్రజా సమస్యలపై చర్చించే దేవాలయం లాంటి శాసనసభలో ఈ అంశాలపై చర్చిస్తామన్నా సిద్ధంగానే ఉన్నాం. బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాపై, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై, అజారుద్దీన్‌పై ఆరోపణలు చేసి.. మా మనోధైర్యాన్ని దెబ్బతిస్తే ఆయా వర్గాలు మిమ్మల్ని క్షమించవు' అని మంత్రి మండిపడ్డారు.

* **చర్చకు అమరవీరుల స్తూపం వద్దకు రావాలి - అడ్లూరి**

గురుకులాల్లో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగినట్లు నిరూపిస్తే వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. గురుకులాలపై చర్చించే ధైర్యం హరీశ్‌రావు, కేటీఆర్‌లకు ఉంటే గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు రావాలని సవాల్ విసిరారు. హరీశ్, కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. హరీశ్, కేటీఆర్ ఇద్దరూ వస్తే.. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లతో కలిసి తానూ హాజరవుతాని చెప్పారు. చర్చల్లో ఓడితే హరీశ్‌రావు కారులోనే వెళ్లి రాజీనామా పత్రాన్ని ఇస్తానన్నారు. ప్రవీణ్‌కుమార్ ఒక్కరే వస్తే.. చర్చకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి సరిపోతారని వెల్లడించారు.

# మీ.. మా.. పాలనపై చర్చకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

**మెట్రో భూములపై కన్ను**

''కేసీఆర్ హయాంలో పంటలు, ఆదాయం, సాగునీరు.. ఇలా అన్నింట్లోనూ తెలంగాణ రెట్టింపునకు మించి అభివృద్ధి సాధించింది. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఇచ్చినట్లు ఒక్క ప్రాజెక్టు ఇవ్వకున్నా.. అదనంగా ఒక్క రూపాయి కేటాయించకున్నా.. భారాస హయాంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాం. ఇంతటి ధనిక రాష్ట్రం గురించి సీఎం ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలి. తెలంగాణ అప్పులు రూ.2.75 లక్షల కోట్లు మాత్రమేనని కేంద్రం స్పష్టంగా చెప్పినా.. రేవంత్‌రెడ్డి పదే పదే అప్పులు, మిత్తిలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతుభరోసా ఇవ్వకుండా.. సంపూర్ణ రుణమాఫీ చేయకుండా.. కౌలు రైతులు, రైతుకూలీలకు ఆర్థిక సాయం చేయకుండా.. ఇప్పటికే రాష్ట్రంలోని అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.13 లక్షల కోట్లను ఎగబెట్టింది. కాంగ్రెస్ పాలనలో 'మందగమనం, మందు గమనం' తప్ప ఇంకేమీ లేదు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. మద్యం అమ్మకాలను నిషేధించాలి. మెట్రో రైలుకు సంబంధించి ఎల్అండ్‌టీ చేసిన రూ.14 వేల కోట్ల అప్పును ఎందుకు ప్రభుత్వం నెత్తిన మోపారు? మేం అధికారంలో ఉన్నప్పుడు రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకూ మెట్రో విస్తరణకు ఎలాంటి షరతులు లేకుండా అనుమతించిన కేంద్రం.. ఇప్పుడు ఫేజ్ 1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎందుకు చెబుతోంది..? మెట్రో పేరుతో 280 ఎకరాల భూములపై కన్నేసి.. వారి అనుయాయులకు కట్టబెట్టే కుట్రలో భాగమే ఇది'' అని కేటీఆర్ ఆరోపించారు.

# ప్రపంచ శాంతికి భారత్ కృషి

(మొదటిపేజీ తరువాయి)

ఇరాన్ రాయబార కార్యాలయం ఈ చర్చల వివరాలను వెల్లడించింది. ఇటీవల భారత్ విజయవంతంగా నిర్వహించిన బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం పట్ల పెజెష్కియన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికల ద్వారా ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేస్తూ.. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రవాణా, అంతర్జాతీయ వ్యవహారాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయంగా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు కుదిరిన ఒప్పందాలకు ఇరాన్ కట్టుబడి ఉందని పెజెష్కియన్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శాశ్వత శాంతి, భద్రతల స్థాపన కోసం ఇతర పక్షాలు కూడా బాధ్యతాయుతంగా నిబంధనలను అమలు చేయాలని ఆయన కోరారు. దురాక్రమణలను నిరోధించడంలో అంతర్జాతీయ సమాజం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై అనేక అంశాల్లో ఇరు దేశాల అభిప్రాయాలు ఏకీభవించడం వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు, స్వేచ్ఛా నౌకాయాన పరిరక్షణకు దోహదపడే ఒప్పందాలను ప్రధాని మోదీ గతంలోనూ స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# జూన్‌లో జీఎస్టీ వసూళ్ల జోరు.. రూ.1.94 లక్షల కోట్లు దాటిన ఆదాయం

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. ఈ ఏడాది జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1.94 లక్షల కోట్లు దాటింది. నేడు విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లు 13.9 శాతం పెరిగాయి. ముఖ్యంగా దిగుమతులపై వచ్చే పన్ను రాబడి గణనీయంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. 2026 జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,94,812 కోట్లుగా నమోదైంది. గత సంవత్సరం జూన్‌లో ఈ మొత్తం రూ.1,71,105 కోట్లుగా ఉంది. ఈ పెరుగుదలలో దిగుమతులపై వచ్చే జీఎస్టీ వాటానే అధికం. దిగుమతులపై పన్ను రాబడి ఏకంగా 34.6 శాతం పెరిగి రూ.60,038 కోట్లకు చేరుకుంది. అయితే, దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన జీఎస్టీ ఆదాయం మాత్రం 6.5 శాతం వృద్ధితో రూ.1,34,774 కోట్లుగా నమోదైంది. దేశీయ వసూళ్ల వృద్ధి రేటు కంటే దిగుమతులపై వసూళ్ల వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం గమనార్హం. రిఫండ్‌ల తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం జూన్‌లో 11.2 శాతం వృద్ధితో రూ.1,62,377 కోట్లకు చేరింది. గతేడాది ఇదే నెలలో నికర వసూళ్లు రూ.1,45,984 కోట్లుగా ఉన్నాయి. ఈసారి మొత్తం రిఫండ్‌లు కూడా దాదాపు 30 శాతం పెరిగి రూ.32,436 కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో దేశీయ రిఫండ్‌లు 42.9 శాతం పెరిగి రూ.17,767 కోట్లకు చేరగా, ఎగుమతులపై 'ఐస్‌గేట్' (ICE GATE) ద్వారా ఇచ్చిన రిఫండ్‌లు 15.6 శాతం పెరిగి రూ.14,669 కోట్లుగా ఉన్నాయి. ఇక, నికర ఆదాయాన్ని విశ్లేషిస్తే.. దేశీయ లావాదేవీలపై వచ్చిన నికర జీఎస్టీ రాబడి కేవలం 2.6 శాతం మాత్రమే పెరిగి రూ.1,17,007 కోట్లుగా ఉంది. అదే సమయంలో దిగుమతులపై వచ్చిన నికర కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం ఏకంగా 42.2 శాతం పెరిగి రూ.45,370 కోట్లకు చేరింది. ఇది దిగుమతులపై ఆధారపడి పన్ను వసూళ్లు ఎంతగా పెరిగాయో స్పష్టం చేస్తోంది. ఇక, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202627) తొలి త్రైమాసికం (ఏప్రిల్ జూన్) గణాంకాలను పరిశీలిస్తే.. స్థూల జీఎస్టీ వసూళ్లు 8.4 శాతం వృద్ధితో రూ.6,31,699 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో ఈ వసూళ్లు రూ.5,82,542 కోట్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో నికర జీఎస్టీ రాబడి 7.1 శాతం పెరిగి రూ.5,40,218 కోట్లుగా నమోదైంది. మే నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లుగా నమోదవగా, జూన్‌లోనూ అదే స్థాయి వసూళ్లు కొనసాగడం ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సూచికగా నిపుణులు భావిస్తున్నారు.

# ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు

భారత సైన్యం 31వ అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పదవీ విరమణ చేసిన జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో ఆయన ఈ బాధ్యతలను స్వీకరించారు. ఈ నియామకం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ.. విధి, గౌరవం, దేశమే ప్రథమం అనే ఆదర్శాలకు కట్టుబడి సైన్యాన్ని నడిపిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సౌత్ బ్లాక్‌లో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన తండ్రి, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేఎం సేథ్‌కు ఆయన సెల్యూట్ చేయడం, ఆయన సోదరుడు రియర్ అడ్మిరల్ రవ్నీశ్ సేథ్ ఆయనకు సెల్యూట్ చేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా జనరల్ సేథ్ మాట్లాడుతూ.. 'విజయ్' అనే నినాదంతో తన ప్రాధాన్యతలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరిహద్దుల్లో నిరంతర నిఘా, వినూత్న ఆవిష్కరణలు, వైమానిక నౌకాదళాలతో సమన్వయం, ఆత్మనిర్భరత, సైనికుల సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం అనే ఐదు అంశాలే తన లక్ష్యాలని వివరించారు. భారత సైన్యానికి నాయకత్వం వహించే గౌరవం, బాధ్యతను అప్పగించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు సైన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ సాయుధ బలగాల కోసం ఇచ్చిన 'జై' (JAI జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రమే తన 'విజయ్' ప్రాధాన్యతలకు పునాది అని, ఇది తమను విజయం వైపు నడిపిస్తుందని జనరల్ సేథ్ పేర్కొన్నారు.

# రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో పీఎం/సీఎం తొలగింపు బిల్లు?

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల పదవులకు సంబంధించి కీలక రాజ్యాంగ సవరణకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. 130వ రాజ్యాంగ సవరణ బిల్లును రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. అవినీతి వంటి తీవ్రమైన కేసుల్లో ప్రధాని లేదా సీఎం అరెస్టై 30 రోజులకు పైగా జైలులో ఉంటే వారి పదవిని రద్దు చేయాలన్నదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. గతేడాది ప్రవేశపెట్టిన ఈ బిల్లును ప్రతిపక్షాల డిమాండ్ మేరకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపారు. జేపీసీ నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లే అవకాశముందని సమాచారం. ఈ బిల్లు రాజ్యాంగ సవరణకు సంబంధించినది కావడంతో ప్రత్యేక మెజారిటీ అవసరం. లోక్‌సభ, రాజ్యసభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది మద్దతు తెలపాలి. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 నిబంధనలను కూడా పాటించాల్సి ఉంటుంది. గతంలో ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ అత్యున్నత ప్రజాప్రతినిధుల పదవులకు సంబంధించిన అంశం కావడంతో మరింత పరిశీలన అవసరమని అప్పట్లో వాదించాయి. గతేడాదితో పోలిస్తే పార్లమెంట్‌లో ఎన్డీయే బలం పెరిగింది. అయినప్పటికీ రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడొంతుల మెజారిటీ మాత్రం ఇంకా లేదు. అందుకే బీజేడీ, వైఎస్సార్‌సీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ బిల్లుకు అవి మద్దతు ఇస్తాయా లేదా అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వాటి నిర్ణయంపైనే బిల్లు భవితవ్యం ఆధారపడే అవకాశముంది.

# నయారా ఎనర్జీ కీలక నిర్ణయం.. పెట్రోల్, డీజిల్ ధరల్లో కోత

దేశవ్యాప్తంగా వాహనదారులకు నయారా ఎనర్జీ భారీ ఊరట కల్పించింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 5, డీజిల్‌పై లీటర్‌కు రూ. 3 చొప్పున కోత విధించింది. దేశవ్యాప్తంగా ఉన్న 7,000కు పైగా నయారా రిటైల్ ఔట్‌లెట్లలో ఈ తగ్గిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. గత రెండేళ్లలో దేశంలో ఒక ఇంధన రిటైల్ సంస్థ ధరలను తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం, కీలకమైన సముద్ర మార్గాలు తిరిగి తెరుచుకోవడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలోనే నయారా ఎనర్జీ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, రాష్ట్రాల వారీగా ఉండే వ్యాట్ వంటి స్థానిక పన్నుల కారణంగా తుది రిటైల్ ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. నయారా ధరలను తగ్గించినప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మాత్రం పాత ధరలనే కొనసాగిస్తున్నాయి. దేశంలోని 90 శాతానికి పైగా ఇంధన మార్కెట్‌ను నియంత్రించే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( హెచ్‌పీసీఎల్ ) తమ ధరలలో ఎటువంటి మార్పు చేయలేదు. ఢిల్లీలోని ఐఓసీ బంకుల్లో పెట్రోల్ లీటర్ రూ. 102.12, డీజిల్ రూ. 95.20 వద్ద స్థిరంగా ఉన్నాయి. కాగా, ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో మార్చి 26న నయారా పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 పెంచింది. తాజా తగ్గింపుతో ఆ పెంపును పూర్తిగా వెనక్కి తీసుకున్నట్లయింది. మరోవైపు మే నెల ద్వితీయార్థంలో ప్రభుత్వ రంగ సంస్థలు పలు దఫాలుగా పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ. 7.50 చొప్పున పెంచడం గమనార్హం.

# ఇందిరమ్మ జీవిత బీమా ఏదీ?

హైదరాబాద్ : రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.ఐదు లక్షల చొప్పున ఇందిరమ్మ జీవిత బీమాను అమలు చేస్తామని ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించింది. జూన్ 2 నాటి రాష్ట్రావతరణ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకం గురించి ప్రత్యేకంగా ప్రస్తావన చేశారు. దానికోసం రూ.4 వేల కోట్లు కేటాయించామనీ, ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ఏదైనా అనుకోని ప్రమాదాల్లో కుటుంబ యజమానికి ప్రాణనష్టం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా నామినీకి రూ.ఐదు లక్షల బీమా సొమ్మును వారం, పది రోజుల్లో అందిస్తామని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కుటుంబాల వివరాలు, ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పంద ప్రక్రియ జరగలేదు. తెల్ల రేషన్‌కార్డుల్ని ప్రామాణికంగా తీసుకొని ఈ బీమాను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ నామినీల పేర్లను ఇప్పటి వరకు సేకరించలేదు.

**'ఆసరా' కోసం నిరీక్షణ**

రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల కోసం కొత్త లబ్దిదారులు ఎంతో కాలంగా నిరీక్షిస్తున్నారు. జూన్ రెండో తేదీ నుంచి రెండు లక్షల మంది కొత్త లబ్ధిదారులకు చేయూత పథకం పేరుతో ఆసరా పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ నెలదాటినా ఇప్పటికీ అమల్లోకి రాలేదు. 'ఆసరా' కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కానీ అర్హుల జాబితాను ఇప్పటికీ విడుదల చేయలేదు. దీంతో కొత్తగా ఈ పించన్ల పరిధిలోకి వస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎదురుచూపులు చూడక తప్పట్లేదు. ప్రభుత్వ జాప్యం పట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. జూన్ నెలకు సంబంధించిన ఆసరా పించన్లను ప్రాంతాల వారీ దశలవారీ చెల్లిస్తున్నారని, లబ్దిదారులకు సకాలంలో వట్లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నిధుల్ని రైతు భరోసాకు మళ్లించారని విమర్శలు చేస్తున్నారు.

**టిఫిన్ పెట్టట్లే...**

రాష్ట్రంలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియెట్ విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.800 కోట్లు కేటాయించింది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దానికోసం రూ.వంద కోట్లు ప్రతిపాదించారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమైంది. కానీ ఇప్పటి వరకు 1,269 పాఠశాలలు, 33 కాలేజీలు కలిపి మొత్తం 1,302 ప్రభుత్వ విద్యాసంస్థల్లోని 1,44,610 మంది విద్యార్థులకే అల్పాహారం అందిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కలిపి సుమారు 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఇంకా 20.5 లక్షల మంది విద్యార్థులకు టిఫిన్లు అందట్లేదు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలుంటే, ప్రస్తుత విద్యాసంవత్సరంలో 2,769 బడుల్లోనే ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించారు.

# ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, పీఆర్సీ సాధిస్తాం

* ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి.

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : పీఆర్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పీఆర్టీయూ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సంఘ బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యలు, ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలపై విస్తృతంగా ప్రసంగించారు. మండల బాధ్యులు లేవనెత్తిన వివిధ సమస్యలపై స్పందిస్తూ ఆయన ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు. రేషనలైజేషన్ మార్గదర్శకాల్లో అవసరమైన మార్పులు చేయించేలా ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని, కె జి బి వి ఉపాధ్యాయుల జీతాల పెంపు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల, ఉపాధ్యాయులకు కూడా "ఈ హెచ్ ఎస్" పథకం వర్తించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో టైమ్ టేబుల్ మార్పు అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం తీసుకునే విషయంలో అన్ని సంఘాల కంటే పీఆర్టీయూ టీఎస్‌కే ఎక్కువ అర్హత, విశ్వసనీయత ఉంది" అని పేర్కొంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పోస్టుల అప్‌గ్రేడేషన్ కోసం కృషి కొనసాగుతోందన్నారు. మెడికల్




బిల్లుల క్లియరెన్స్ వేగవంతం చేయిస్తామని హామీ ఇచ్చారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 1 నుంచి ఒ పి ఎస్ అమలు దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. సి పి ఎస్ రద్దు కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయించే వరకు పీఆర్టీయూ టీఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ ఏఐఎఫ్టీవో జాతీయ ఉపాధ్యక్షురాలు గీతారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంఘం మాజీ అధ్యక్షులు బద్రీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ బాధ్యులు హల్యా నాయక్, 18 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పారదర్శకత రెవిన్యూ పాలనే లక్ష్యం

* జవాబుదారితనం తో వ్యవహరించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి
* జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని. పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలను, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరాగడా గని వద్ద బొగ్గు కార్మికుల నిరసన

* మేనేజర్‌కు వినతి



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి : 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పంద కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో జూలై 1 నుండి అమలులోకి రావలసిన 12వ వేతన ఒప్పంద ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జాతీయ కార్మిక సంఘాల ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఖైరాగడా ఓపెన్ కాస్ట్ గని వద్ద "డిమాండ్ల దినోత్సవం" నిరసన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కోల్ ఇండియా యాజమాన్యం తక్షణమే వేతన ఒప్పంద చర్చల కమిటీని ఏర్పాటు చేయాలని, ఇటీవల కోల్‌కతా అపెక్స్ కమిటీ సమావేశంలో ప్రతిపాదించిన లేబర్ కోడ్‌ల అమలును నిలిపివేసి వేతన ఒప్పందానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేనేజర్ సునీల్‌కు జాతీయ కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే. కిరణ్ బాబు, మీస చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి మాల ఓదెలు, ఏరియా షిఫ్ట్ ఇంచార్జి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, కాప్రా : చక్రిపురం కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్, గౌరవాధ్యక్షులు రాఘవరెడ్డి, సలహాదారులు రణధీర్ రెడ్డి, పుట్ట సహదేవ్ గౌడ్, కమిటీ సభ్యులు రవీందర్ గంగపుత్ర, వెంకటేష్ గుప్తా, అలాగే కాలనీ వాసులు నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వినోద్ నాయి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సేవల ముగింపు కాదు

* ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పదవి విరమణ విశ్రాంతి కాదని, మరో కొత్త ప్రయాణానికి ఆరంభం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ డీఈఈ దడిపల్లి మనోహర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మనోహర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి, బొకేను అందజేసి పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవలో ఆయన నిబద్ధతతో, నిజాయితీతో ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సేవలో 35 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన దడిపల్లి మనోహర్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, ఇంకా ఎక్కువగా సమాజ సేవకు సమయం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ లు చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, గుణగంటి హేమ సతీష్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, వల్దాసు శ్రీను(రెబల్), ఎడ్ల వీరమల్లు యాదవ్, నాగు నాయక్, పడిదల రవి, చెంచల నిఖిల్, అబ్బాస్, శ్రీహర్ష చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు మొక్కలతో శుభాకాంక్షలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ బాబు, ప్రకృతి వైద్యులు డాక్టర్ సుగుణారావులకు ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సింగభూపాలెంలో ప్రకృతి వైద్యులు డాక్టర్ సుగుణారావు కుమార్తె ప్రధానం వేడుక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ బాబును మొక్కతో సత్కరించారు. అదే సందర్భంగా డాక్టర్ సుగుణారావుకు కూడా మొక్కను అందజేసి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రకృతి హరిత దీక్ష తీసుకుని మొక్కలను పంపిణీ చేయడం, నాటడం, పెంచడం వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న నైనిక రజువాను డాక్టర్ రమేష్ బాబు ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణ కోసం ఆమె చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా నైనిక రజువా మాట్లాడుతూ "ఒక శుభకార్యానికి ఒక మొక్క" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలోని శుభకార్యాల సందర్భంగా మొక్కలను బహుమతిగా అందించి, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, ఝాన్సీ రాణి, నైనిక రజువా తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న భవనం పై నుంచి పడి కార్మికుడు మృతి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనంలో పనిచేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు పై అంతస్తు నుంచి కిందపడడంతో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఒడిశా రాష్ట్రానికి చెందిన రణస్థల కృష్ణారావు (40) గత కొన్నేళ్లుగా కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివాసముంటూ గోవా కర్రలు (స్కాఫోల్డింగ్) ఏర్పాటు చేసే పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం కైలాసగిరి అంబేద్కర్ విగ్రహం సమీపంలోని నిర్మాణంలో ఉన్న భవనంలో స్కాఫోల్డింగ్ పనుల కోసం తన సోదరుడు రణస్థల శంకర్‌రావు, బాబాయితో కలిసి పనికి వెళ్లాడు. ఉదయం సుమారు 11.10 గంటల సమయంలో రెండో అంతస్తులో గోవా కర్రలు ఏర్పాటు చేస్తుండగా, తడి కర్రలు సమీపంలోని విద్యుత్ వైర్లను తాకడంతో విద్యుత్ ప్రవహించినట్లు సమాచారం. దీంతో శంకర్‌రావు ప్రాణ భయంతో పక్కనే ఉన్న భవనం పైకి దూకగా, కృష్ణారావు రెండో అంతస్తు నుంచి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. భవన యజమాని తగిన భద్రతా చర్యలు తీసుకోకుండా పనులు చేయించడమే ప్రమాదానికి కారణమని మృతుడి సోదరుడు రణస్థల శంకర్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి వరం

* లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ
* ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, ప్రజాస్ఫూర్తి : కొత్తగూడెం పట్టణంలో గల కొత్తగూడెం క్లబ్ నందు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని ,ఆపద కాలంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందని, ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతోందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్ నాయక్ , సొసైటీ మండే వీర హనుమంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసిల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, ప్రసాద్, కార్పొరేటర్లు, నాయకులు వాసిరెడ్డి మురళీ, సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ




ప్రజాస్ఫూర్తి, కాప్రా : లయన్స్ జిల్లా 324 హెచ్ చార్టర్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కుషాయిగూడ ఆధ్వర్యంలో సౌత్ కమలనగర్ ప్రభుత్వ ఎం.పి.యు.పి. పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ లయన్స్ ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్ లయన్ కొత్త రామారావు, జిల్లా కార్యదర్శి (గ్లోబల్ కాజెస్) లయన్ కొత్తపల్లి రాంబాబు, క్లబ్ అధ్యక్షుడు లయన్ తారకేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి లయన్ చి. వెంకట రామరాజు, కోశాధికారి లయన్ మోహన్, సీనియర్ సభ్యులు లయన్ చంద్రశేఖర్, లయన్ రవిశంకర్ రాజు, లయన్ పెద్ది శ్రీనివాస్, లయన్ అంజనీ కుమార్, లయన్ శ్రావణ్, లయన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ రవి ప్రసాద్‌కు, అలాగే కార్యక్రమం విజయవంతానికి సహకరించిన తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ గంప నాగేశ్వరరావుకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవే ధ్యేయంగా లయన్స్ సంస్థ విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## షాద్‌నగర్‌లో భరోసా సీడిఈడబ్ల్యు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ :మహిళలు, గృహహింస,లైంగిక వేధింపులు ,కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలిచేందుకు తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా సీడిఈడబ్ల్యు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభమైంది. ఈ కేంద్రాన్ని షాద్‌నగర్ డీసీపీ శిరీషా రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మహిళలు, ఇతర బాధితులకు చట్టపరమైన సలహాలు, మానసిక పరామర్శ, కుటుంబ కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సహాయ సేవలను ఒకే చోట అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బాధితులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, ఎస్ ఐ సుసిల పోలీసు అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే సీడిఈడబ్ల్యు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కౌన్సిలర్ ప్రసన్నలక్ష్మి, రిసెప్షనిస్ట్ అనిత తో పాటు ఇతర సిబ్బంది కూడా హాజరయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వాసిరెడ్డి మురళి



చుంచుపల్లి , ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల అనారోగ్యం చెంది వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ఒక వరంగా మారిందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు .

## పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్ : షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లమో ఇంజనీరింగ్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ రియల్ ఎస్టేట్ అండ్ వాల్యుయేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, బుధవారం నుంచి ఈ నెల 3 వ తేది లోపు దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొరకు ఈ నెల 4వ తేదీ పాలీసెట్ ఉత్తీర్ణులతో పాటు పాలిసెట్ అర్హత సాధించని అభ్యర్థులు, పదవ తరగతి పాస్ అయిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్, నిర్ణీత ఫీజుతో ఆ నెల 4న ఉదయం సమయం 9:30 నిమిషాలకు వ్యక్తిగతంగా హాజరుకావాలని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేరాలని కోరారు.

## శ్రీ జగన్నాథ రథయాత్రకు మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కళింగ కల్చరల్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రథయాత్ర కార్యక్రమం విశిష్టతను వివరించి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్‌తో పాటు కళింగ కల్చరల్ కమిటీ సభ్యులు , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



స్టేషన్ ఘనపూర్/జనగామ, ప్రజాస్ఫూర్తి : నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో లింగాల ఘణపురం బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్, జీడికల్ గ్రామ సర్పంచ్ కొండబోయిన మమత, వార్డు సభ్యుడు మొల వెంకట్ రెడ్డి తోపాటు 30 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజక వర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లో అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతం గా సంక్షేమ పథకాలను అమలు చేయ డం తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధుల తో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీని మ రింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్య కర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తు ఫారాలను ఓటర్ల సమక్షంలో పూర్తి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: మండల వ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు బి ఎల్ ఓ, కోక్యాతండా జీపీవో ఉపేందర్ బుధవారం తెలిపారు. గ్రామంలో సుమారు 1200 ఓట్లు ఉన్నాయని, ఇప్పటికే ఓటర్ల అందరికీ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి దరఖాస్తు ఫారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఓటర్ కి దరఖాస్తు ఫారాలు చేరాయని ప్రస్తుతం దరఖాస్తు ఫారాలను ఓటర్ల సమక్షంలో పూర్తి చేసి ప్రభుత్వ సూచనల మేరకు త్వరలో ఆన్లైన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామస్తులు తమకు అందిన దరఖాస్తు ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి పాస్ ఫోటోలు అంటించి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బారి మల్సూర్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపె వినయ్ కుమార్ వివాహం తేజశ్రీ తో బుధవారం పాలేరు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , బిసి సెల్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు,బారి మల్సూర్ యాదవ్,గట్టుసింగారం ఉప సర్పంచ్ శీలం జానయ్య యాదవ్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు సైదుబాబు యాదవ్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగిన వినయ్ కుమార్ ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయం అని కొనియాడారు. శుభ ముహూర్తాన ఒక్కటవుతున్న శుభవేళ నూతన జంట దాంపత్య జీవితం సంతోషంగా సాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కలకొండ దివ్య,ప్రశాంత్,బారి రమేష్ యాదవ్,నాయకులు కలకొండ వీరస్వామి,బొజ్జ ఉపేందర్ ఆడెపు వీరస్వామి,పయ్యావుల నరేష్,పెరుగు వీరబాబు, మచ్చా నరేష్,సిపిఎం నాయకులు భారీ లింగయ్య,మాజీ విద్యాకమిటీ చైర్మన్ కొత్తా నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల డాక్టర్‌కు సత్కారం

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ అఫ్ కొత్తగూడెం మిలినియం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ స్వప్నను సత్కరించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బాబురావు దోతి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు అందిస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేశ్వరావు, కోశాధికారి గోవర్ధనరావు, శాంతయ్య, జె.బి.మోహన్, రాజేశ్వరావు, గబ్బేట్ట రాజయ్య, బొక్క శ్రీనివాస్, లయన్ పెద్దలు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ప్రజా స్ఫూర్తి, నల్లగొండ : తెలుగు రాష్ట్రాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాలుగా మారిన మోస్ట్ వాంటెడ్ కరుడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు అత్యంత సాహసోపేతంగా అరెస్టు చేశారు. మంగళవారం ఎస్పీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భీమవరం జిల్లా నర్సాపురం కు చెందిన భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మి రాజు , పల్నాడు జిల్లాకు చెందిన వేల్పుల అతేంద్రలను పట్టుకునే క్రమంలో అతడు ఇనుప రాడ్, కత్తితో పోలీసులపై దాడి చేయడంతో ఒక హెడ్ కానిస్టేబుల్ గాయపడగా, ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు తొలుత గాలిలో హెచ్చరిక కాల్పులు జరిపి, అనంతరం నిందితుడి కాళ్లపై కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు.. నల్గొండ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ యం. జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఇన్‌స్పెక్టర్ పీ.ఎన్. డి. ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని,ఈ బృందాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించి, వందలాది




సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, వరుస దొంగతనాలకు పాల్పడుతున్నది కరుడుగట్టిన పాత నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అమ్మిరాజు ముఠా అని గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 30న ఔటర్ రింగ్ రోడ్ ఓర్ ర్ వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. నిందితుడు డీసీఎం వాహనం నాగార్జునసాగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వాహనాన్ని వెంబడించి ఆపేందుకు ప్రయత్నించారు.వాహనం ఆపిన వెంటనే నిందితుడు ఒక్కసారిగా కిందకు దూకి తన వద్ద ఉన్న ఇనుప రాడ్‌తో డ్యూటీలో ఉన్న సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరిపై దాడి చేశారు. ఆత్మరక్షణ కోసం ముందుగా మూడు రౌండ్లు గాలిలో హెచ్చరిక కాల్పులు జరిపారు. అయినప్పటికీ నిందితుడు పోలీసులపై దాడిని కొనసాగించడంతో, ఆత్మరక్షణలో భాగంగా అతని కాళ్లపై కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు.గాయపడిన నిందితుడు, వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులపై యాడికి సంబంధించిన కేసు నమోదు చేశారు. ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక చోరీలకు పాల్పడినట్లు విచారణలో అంగీకరించారు. ప్రధాన నిందితుడు శ్రీకాంత్‌పై గతంలోనే 30కి పైగా కేసులు నమోదయ్యాయి. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా 42 కి పైగా చోరీలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. అతడు దొంగిలించిన సొత్తు, ఇతర సహచర నిందితుల వివరాలు ఇంకా దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉందని తెలిపారు.ప్రధాన నిందితుడు పాల్గొన్న చోరీల కేసుల్లో మొత్తం తెలుగు రాష్ట్రాల్లో 10 నేరస్థలాల్లో వేలిముద్రలు లభ్యమయ్యాయి. వాటిలో నల్లగొండ జిల్లాలో 3, ఆంధ్రప్రదేశ్‌లో 7 నేరస్థలాల్లో అతని వేలిముద్రలను పోలీసులు గుర్తించారు. ఇందులో మొత్తం నల్లగొండ జిల్లా లో 8 కేసులలో నిందితునిగా గుర్తించారు. కరుడుగట్టిన ఇట్టి నిందితుడిని సమర్థవంతంగా ప్రాణాలకు తెగించి పట్టుకున్న సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాల్గూడ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , ఎస్సై విజయ్ కుమార్ సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, పుష్పగిరి, నాగరాజు, వహీద్ పాష, ఫయాజ్, కానిస్టేబుల్స్ శివరాజ్, నరేష్, ,గులాందస్తగిరి, కమల్ కిషోర్, సాయి, జునైద్, ఆశ్రర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వీరికి నగదు బహుమతులు , ప్రశంసా పత్రాలు ప్రకటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో.. మహిళలకే పెద్దపీట

- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ
- 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యతిస్తూ పెద్దపీట వేసిందని 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డులో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మహిళల పేరిట మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల కుమార్ గౌడ్, మార్గం నర్సింహ్మా యాదవ్, మొగుదాల రాములు, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, బయ్య సంపత్, మొగుదాల రాకేష్ గౌడ్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాకు.. దివిస్ పరిశ్రమ కృషి అభినందనీయం

- 13వ వార్డులో ఆర్వో ప్లాంట్ ప్రారంభం
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాకు దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ కాలనీలో దివిస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రజలకు త్రాగునీరు అందించిన ప్లాంట్లో పూర్తిగా చెడిపోయాయని ఆయా వార్డుల కౌన్సిలర్లు మా దృష్టికి తీసుకువచ్చారన్నారు. వెంటనే దివిస్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి, చెడిపోయిన ఆర్వో ప్లాంట్లను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఆర్వో ప్లాంట్లతో ప్రజలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు, స్వచ్ఛమైన త్రాగు నీరు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. వార్డులలో ఎలాంటి సమస్యలు తలెత్తిన సంబంధిత కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాలని, సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాక చిరంజీవి, ఊడుగు రమేష్ గౌడ్, చింతల సాయిలు, కోఆప్షన్ మెంబర్ పస్తం గంగరాములు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్కాల కుమార్ గౌడ్, మార్గం నర్సింహ్మా యాదవ్, మొగుదాల రాములు గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, ఎర్రసాని శేఖర్ యాదవ్, దివిస్ ప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన దర్యాప్తు, క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణ

* జిల్లా ఎస్పీ డా. శబరీష్




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, బుధవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని స్టేషన్ రికార్డులు, సీడీ ఫైళ్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ, వివిధ గదులు,మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. మరిపెడ ఎస్ఐతో పెండింగ్ ఫైళ్లు, దర్యాప్తులో ఉన్న కేసులు,విచారణ నివేదికల తయారీ, వాటి నాణ్యత, సమయపాలనపై సమీక్ష నిర్వహించి, ప్రతి కేసులో చట్టపరమైన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తో ప్రత్యేకంగా మాట్లాడి, గ్రామాల్లో ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని, నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానాస్పద వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి పోలీసులకు అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు .

## భూలక్ష్మి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే గండ్ర దంపతులు

జయశంకర్ భూపాలపల్లి , (ప్రజాస్ఫూర్తి ) : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి వార్డులో బుధవారం నిర్వహించిన భూలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పద్మ దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు వార్డు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. పుల్లూరి రామయ్యపల్లిలో పెద్దమ్మతల్లి ఆలయం, లక్ష్మీదేవర ఆలయం, అంతర్గత రహదారులు తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ.4 కోట్లు వెచ్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నక్ష కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలో అమలు అవుతున్న నక్ష కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నక్ష కార్యక్రమం లక్ష్యాలు, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా పనిచేయాలని ఆదేశించారు.నక్ష కార్యక్రమం కింద మంజూరైన పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రతి వారం క్షేత్ర సందర్శన చేసి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. నక్ష కార్యక్రమం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, అధికారులు బాధ్యతతో పనిచేసి లక్ష్యాన్ని 100% చేరుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే సర్వే ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ వినోద్ కుమార్,టౌన్ ప్లానింగ్ అధికారి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు, పట్టాలు, నెంబర్ లకై సిపిఐ కలెక్టరేట్ ముట్టడి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు, ఇంటి నెంబర్లకై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్పై గుడిసె వేసి ఇంటి నమూనాలతో వినూత్న ఆందోళన నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత 40 మంది సిపిఐ నేతల అరెస్టు టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఆందోళనలో ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి హజరై మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేవరకు సిపిఐ పోరాటం ఆగదన్నారు. ఇంటి స్థలాలు పేదలకు పంచకపోతే సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి, నన్ను సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు, తండా సందీప్, నరా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, తురక రమేష్, సమ్మయ్య,ఆబోతు అశోక్, మహమూద్, చిరంజీవి, పాల్, వెంకటరెడ్డి, చిర్ర సత్యనారాయణ,భూక్య హరి, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం వామపక్షాల ఆధ్వర్యంలో మహాధర్నా

కొత్తగూడెం , ప్రజాస్ఫూర్తి : కొత్తగూడెం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వద్ద ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం సిపిఐ ,సిపిఎం న్యూ డెమొక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు . ధర్నా కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె .సాబీర్ పాషా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ . నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ప్రజా ఉద్యమం ఆగదని , పట్టణ పరిధిలో జీవో నెంబర్ 76ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన నిరుపేదలందరికీ పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులతోపాటు నాయకులతోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవీఆర్' ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు




అందోలు, ప్రజాస్ఫూర్తి : 2026 పదవతరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన జోగిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీవీఆర్ ఫ్రెండ్స్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నగదు బహుమతులను అందజేయనున్నట్లు అసోసియేషన్ తరపున ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. జేఎస్ జరాద్ రాజు 574, ఎస్.సాత్విక్ 569, బీ.అకాశ్ 565, ఎం.నాగరాజు 565 మార్కులను సంపాదించారన్నారు. జరాద్ రాజు రాష్ట్ర స్థాయిలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌ల స్థాయిలో అత్యధికంగా మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయి అవార్డు పొందినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సమర్థులైన విద్యార్థులు ఉంటారని, వారిని ప్రోత్సహించేందుకే ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులను అందజేయనున్నట్లు జీవీఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు తెలిపారు.

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేటీకరణపై భూపాలపల్లి లో పోరాటం ఉధృతం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని సీహెచ్పీ, ఎహెచ్పీ విభాగాల నిర్వహణను మూడు సంవత్సరాల పాటు రూ.255 కోట్ల వ్యయంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు పిలిచిన టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి. నిరసనలో భాగంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ నిరసనను గట్టిగా చాటిచెప్పారు.కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రధాన గేట్ నుంచి సర్వీస్ బిల్డింగ్ వరకు సాగిన బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రజారంగ సంస్థలను బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. ర్యాలీతో ప్రాజెక్టు ప్రాంగణం ఉద్యమ నినాదాలతో మార్మోగింది. ఈ ఆందోళనకు టీజీపీఈఎ, టీఎస్ఈఎఈఎ, 1104 యూనియన్, 327 యూనియన్, 1535 యూనియన్, కెమిస్ట్ అసోసియేషన్, డిప్లొమా అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఓసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, బీఎంఎస్ ప్రతినిధులు సంఘీభావం ప్రకటించి ఉద్యోగులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు.

## డాక్టర్లే ప్రాణదాతలు.. వారి సేవలు చిరస్మరణీయం

* ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,గణపురం, (ప్రజా స్ఫూర్తి ): సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అపారమని, వారి సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం గణపురం మండలం చెల్పూర్ శివారులోని మెడికల్ కళాశాలలో మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతను భుజాన మోస్తున్న వైద్యులు నిజమైన సేవామూర్తులని కొనియాడారు. అనంతరం మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్యా



చుంచుపల్లి , ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఆరో వార్డు నందు ప్రభుత్వ ఆదేశాల మేర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు పంపిణీ చేసిన ఫారాలను ఇంటింటికి తిరిగి పరిశీలిస్తూ వాటిని ఎలా నింపి వారికి అందజేయాలని సూచనలు చేస్తున్న విద్యానగర్ కాలనీ ఆరవ వార్డు మెంబర్ వాడపల్లి జకరయ్య . ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని ఓటర్లు , స్థానికులు యజ్ఞంలా భావించి ప్రతి గడప తిరుగుతూ నమోదు,మార్పులు, చేర్పులు కార్యక్రమం చేపట్టాలని అన్నారు.గ్రామ బి.ఎల్.ఓ లతో ప్రభుత్వపరంగా చేపడుతున్న విధి విధానాల గూర్చి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లతోపాటు స్థానికులు పాల్గొన్నారు .

## ...లపై దాడులు ఆగడం లేదు

* నాగిరెడ్డిపై రాళ్ల దాడి – ప్రాణహాని బెదిరింపులు
* తహసిల్దార్ పై తప్పుడు ప్రచారం ఖండన



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఇటీవల కొన్ని పత్రికల్లో ప్రచురితమైన *"అక్రమ రిజిస్ట్రేషన్"* వార్త పూర్తిగా ఏకపక్షంగా, వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రచురించబడిందని బాధితులు ఆరోపించారు. సంబంధిత పక్షం వివరణ తీసుకోకుండా, అధికారిక రికార్డులను పరిశీలించకుండా ప్రచురించిన ఈ కథనం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు.ఇదే సమయంలో భూమి వివాదాన్ని అడ్డం పెట్టుకుని పేద రైతులపై బెదిరింపులు, దాడులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

* **నాగిరెడ్డిపై రాళ్ల దాడి చంపేస్తామని బెదిరింపు**

యానాల నాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, వీరిశెట్టి వెంకటయ్య, సుగుణమ్మ, ఉపేందర్ ముగ్గురు కలిసి జెసిబిని దారికి అడ్డంగా నిలిపి భూమిలో జరుగుతున్న పనులను అడ్డుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా భూమికి సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలు చూపించాలని ప్రశ్నించగా, ఉపేందర్ రాయితో దాడి చేశాడని ఆరోపించారు.అంతేకాకుండా "మద్దెల వాళ్లకు భూమి అమ్మావు కాబట్టి నిన్ను చంపేస్తాం" అంటూ ప్రాణహాని బెదిరింపులకు పాల్పడినట్లు నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన ప్రత్యక్ష సాక్షులు, ఫోటోలు, వీడియోలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు.మా వద్ద అధికారిక ఆధారాలు ఉన్నాయిపత్రికల్లో ప్రచురితమైన ఆరోపణలకు భిన్నంగా తమ వద్ద అధికారిక ఆధారాలు ఉన్నాయని బాధితులు తెలిపారు. వాటిలో:రెవెన్యూ శాఖ అధికారుల పరిశీలన నివేదికల గ్రామస్థుల అఫిడవిట్లు* అధికారిక భూ రికార్డులు ఫోటోలు, వీడియోలు* ఎఫ్ ఐ ఆర్ ప్రతులు మరియు ఇతర చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.భూమి వినియోగం, రహదారి ఏర్పాటు, గ్రామస్థుల సమ్మతి తదితర అంశాలు సంబంధిత అధికారుల సమక్షంలోనే జరిగినట్లు ఈ ఆధారాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

* **తహసిల్దార్ పై తప్పుడు ప్రచారం ఖండనీయం**

కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ అధికారులను, ముఖ్యంగా తహసిల్దార్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని నిరాధార ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అధికారిక విచారణ పూర్తికాకముందే ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజల్లో అపోహలు సృష్టించే చర్యగా పేర్కొన్నారు.

***డిమాండ్లు**

తప్పుడు వార్తలను ప్రచురించిన పత్రిక వెంటనే వాస్తవాలను పరిశీలించి ఖండనతో పాటు సవరణ ప్రచురించాలి.* నాగిరెడ్డిపై దాడి చేసి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. అసత్య ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తులపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను జిల్లా కలెక్టర్, ఉన్నత రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు మరియు న్యాయస్థానం ముందు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు."మా భూమి మేము సాగు చేసుకోవద్దా? పేద రైతులపై దాడులు, బెదిరింపులు ఎప్పుడు ఆగుతాయి?"* అని బాధితులు ప్రశ్నిస్తూ, తమకు చట్టపరమైన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గుర్తింపు కార్డు ఉన్నవారికే పనులివ్వాలి: షాద్ నగర్ పెయింటర్స్

* 5రోజులపాటు కొనసాగిన పెయింటర్ల నిరవధిక సమ్మె నేడు ముగింపు




ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్‌నగర్ పట్టణంలో 5రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పెయింటర్లు బుధవారం తమ దీక్షను విరమించారు. శిబిరంలో పెయింటింగ్ పనులకు సంబంధించిన అధికారిక రేట్ల పట్టికను విడుదల చేశారు. స్థానిక గృహ, ఫ్యాక్టరీ యజమానులు ఈ ధరల పట్టికను పాటించాలని, కేవలం యూనియన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న పెయింటర్లకే పనులు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు లేని వ్యక్తులకు పనులు ఇచ్చి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని, యూనియన్ కార్మికులతో చేసే పనులకు తాము పూర్తి బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం పెయింటర్లు బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి తక్కువ ధరలకే పనులు అప్పగించడం వల్ల స్థానిక పెయింటర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, యజమానులు స్పందించి స్థానికులకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, తదితర నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తిరుమల్, గౌరవ అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి రాజు, అలం, సుదర్శన్, సతీష్, ప్రభు, శ్రీశైలంతో పాటు ఆరు మండలాల పెయింటర్లు పాల్గొన్నారు.

## ఈదుల పూసపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ 1 వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే మురళినాయక్,ఒకటవ వార్డు కౌన్సిలర్ దూపటి స్పందన వినయ్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంట గ్యాస్ లేక కట్టలపై వంట చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిసి వారికి ఇబ్బంది కాకుండా వంట గ్యాస్ సామగ్రి ఇప్పించి నేడు వాటికి వంటకు ఉపయోగించడానికి గ్యాస్ స్టవ్ ప్రారంబించటం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా లేదా విద్యార్థులకు సక్రమంగా విద్య బోధన అందుతుంద అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడమే మన ప్రభుత్వ లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు. మన రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డైట్ మెస్ ఛార్జింగ్ అనిపించి విద్యార్థులను ఉన్నతమైన విద్యను అందించడమే కాకుండా వారికి వ్యాయామం క్రిడలు ఇలా మరెన్నో కార్యక్రమాలు చేపడుతుందని ముఖ్యంగా ఈదుల పూసపల్లి పాఠశాల విద్యార్థులు జిల్లాలో మంచిర్యాంకులు సాధించుకుంటున్నారని జిల్లాలో ఎప్పటికీ అదే విధంగా విద్యార్థులు చదువులో పోటీపడాలని వారి జీవిత ఆశయాలను ఒక అవకాశం గా పెట్టుకొని దానికోసం పోటీపడి చదవాలని విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెన్నం గోవర్ధన్ రెడ్డి,దూపటి వినయ్ గౌడ్, శ్రీరాం నాగన్న, రేణికుంట్ల రఘు, కొండ్రెడ్డి మంజుల, పాఠశాల హెడ్ మాస్టర్ పూజారి వీరయ్య,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యం తగదు

* రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాం
* కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: హైవేల నిర్వహణలో నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం తగదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రామవరం గోధుమవాగు వంతెనపై తీవ్రంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల తాత్కాలిక మరమ్మత్తు పనులను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జ్‌పై ప్రమాదకరంగా మారిన గుంతల పట్ల నేషనల్ హైవే అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హైవే అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి, తమ పరిధిలోని రోడ్డుపై ఉన్న గుంతలను శాశ్వత ప్రాతిపదికన పూడ్చి వాహనదారుల ఇబ్బందులను, సమస్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, కార్పొరేటర్ కూరపాటి సుధాకర్, నాయకులు భూక్యా శ్రీనివాస్, నగేష్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుంనగర్ లోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు ప్రత్యక్ష దేవుళ్ళు, సృష్టి కర్త తరువాత ప్రాణం నిలబెట్టేది వారే అన్నారు. వారిని సన్మానించుకోవడం మన ధర్మం అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ శోభన్ బాబులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే, సంస్థ సభ్యులు నగేష్, వంపు మల్లేష్, ఇంటర్న్ తార, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఎంఆర్ఐ సేవలను ప్రారంభించగా, బుధవారం జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఇకపై ఎంఆర్ఐ పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యాధునిక వైద్య సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ), మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి , (ప్రజాస్ఫూర్తి ) : జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ బుధవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.

## అన్నట్టు గానే విద్యార్థులకు రూ,1000 నజరానా



ప్రజాస్ఫూర్తి, భైంసా : ఇటీవల భైంసా మండలం లింగా గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి, పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు రూ.1000 ప్రకటించిన విషయం తెలిసిందే. అన్నట్టుగానే ఈరోజు జూలై ఫస్ట్ కావడంతో పాఠశాలలో చేరిన విద్యార్థులకు గ్రామసర్పంచ్ సుష్మారాణి,ఉపసర్పంచ్ శంకర్, విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో రూ.1000ని అందించారు. అలాగే విద్యార్థులకు అవసరమైనటువంటి బ్యాగ్స్, బుక్స్, పెన్నులను అందించారు. విద్యార్థులకి అందిన నజరానాతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఇది గమనించిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ల పిల్లల్ని సైతం పాఠశాలకు పంపె యోచనతో ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్య అధికారి మనోహర్, రాష్ట్రస్థాయి అధికారులు , సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 1,94,493 మంది స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులు ఉన్నారని తెలిపారు. వారందరికీ దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మూడు నెలల వ్యవధిలో పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మహిళకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రక్తంలో చక్కెర పరీక్ష, సీరం బిలిరుబిన్, సీరం క్రియాటినిన్, బ్లడ్ యూరియా, ఎస్‌జీపీటీ, ఎస్‌జీఓటీ, సీరం ఆల్కలైన్ ఫాస్ఫటేస్, సీరం టోటల్ ప్రోటీన్, సీరం ఆల్బుమిన్ వంటి 10 బయోకెమిస్ట్రీ పరీక్షలు, థైరాయిడ్ పనితీరును అంచనా వేసే టీఎస్‌హెచ్ పరీక్షతో పాటు హీమోగ్లోబిన్, తెల్ల రక్తకణాల సంఖ్య, ప్లేట్‌లెట్ కౌంట్, ఎర్ర రక్తకణాల సంఖ్య తదితర 7 హీమటాలజీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదనంగా రక్తగ్రూప్, ఎత్తు, బరువు, బాడీ మాస్ ఇండెక్స్ (BMI), రక్తపోటు, వైకల్య నిర్ధారణ, శరీర ఉష్ణోగ్రత, గుండె స్పందన రేటు, శ్వాస రేటు, కంటి పరీక్ష, నోటి పరీక్ష, చర్మం , గోళ్ల పరీక్షలు వంటి 12 స్పాట్ స్థాయి ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఈ పరీక్షల ద్వారా మహిళల్లో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న ల్యాబ్ మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, మానవ వనరులు, రీఏజెంట్లు , ఇతర అవసరమైన సామగ్రిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను నిబంధనల ప్రకారం భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యుల ఆరోగ్య పరీక్షలు, నమూనాల సేకరణ, డేటా నమోదు, ఫాలోఅప్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు మేప్మా, మున్సిపల్ శాఖ , డీఆర్‌డీఏ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, డీసీహెచ్‌ఎస్, ఆర్ఎంఓలు, వైద్యులు, టీహబ్ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ఈవో ను సన్మానించిన కొలుకుల జైహింద్



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ఈవో గా బాధ్యతలు చేపట్టిన సతీష్ నీ బుధవారం బి ఆర్ ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జై హింద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. గతంలో ఈవోగా బాధ్యతలు నిర్వహించిన కృష్ణమాచార్యులు ఆలయ అభివృద్ధి కోసం చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఆలయ అభివృద్ధి కోసం తీసుకునే ప్రతి నిర్ణయానికి తన మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ లు నరేందర్ రెడ్డి, సుధాకర్ రావు, నాయకులు. నరసింహారెడ్డి, రాయి విగ్నేష్, వేణు గౌడ్, మైలారం రాజు, సునీత, బత్తిని కళ్యాణ్, నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

తల్లి జన్మనిస్తే.. వైద్యుడు పునర్జన్మనిస్తాడు:

## ట్రినిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**- వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తల్లి మనకు జన్మనిస్తే.. ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడి వైద్యుడు పునర్జన్మనిస్తాడని వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వెస్ట్ బెంగాల్ చీఫ్ మినిస్టర్, డాక్టర్ విద్యా చంద్రరాయ్ పుట్టిన, చనిపోయిన రోజు జులై 1ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. ట్రినిటీ 9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వైద్యులను సన్మానించారు. వారి వద్ద నుంచి అమూల్యమైన విద్యకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాసతో చౌటుప్పల్ లోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. డాక్టర్ పాండురంగం ఆధ్వర్యంలో వైద్యులను సన్మానించారు. మిఠాయిలను తినిపించారు. మనీ ప్లాంట్ మొక్కలను ఇచ్చి వైద్యశాల విషయాలు అన్నీ తెలుసుకున్నారు. అదే విధంగా తంగడపల్లి పీహెచ్ఓను సందర్శించి డాక్టర్ కాటంరాజు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాటంరాజు మాట్లాడుతూ వైద్య వృత్తి గొప్పతనం దేవుడు జీవం పోస్తే, వైద్యుడు నిద్రాహారాలు మాని రోగుల బాగోగులు చూస్తారన్నారు. వైద్య వృత్తిలో ఉన్న వారిని దేవుడుగా భావించి ఆదరిస్తారన్నారు. విద్యార్థులు అందరిలో సమాజానికి అవసరమైన ఉన్నత వైద్యులు కావాలన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల ఇలాంటి కార్యక్రమాలు మమ్మల్ని ఉత్తేజ పరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బిక్షమ్ణారావు, విద్యా సంస్థల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, వైద్యులు వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

*** భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): సింగరేణి భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్2026లో ఏరియాకు 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ఉండగా, 2.15 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. రోజువారీ సగటు ఉత్పత్తి 7,181 టన్నులుగా నమోదైందన్నారు. ఓబీ రిమూవల్‌లో కెటీకెఓసీ 3 గని 153 శాతం పనితీరుతో ముందంజలో ఉండగా, మొత్తం ఓబీ రిమూవల్ 121 శాతం నమోదు చేసినట్లు వివరించారు. జులై నెలలో 3.67 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంతో పాటు 20.43 ఎల్‌బీసీఎం ఓబీ రిమూవల్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి

**- చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు**

**- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రాణాపాయ స్థితి ప్రజలను కాపాడడానికి వైద్యులు చేస్తున్న వైద్య సేవలు వెలకట్టలేనివని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పూలబొకేలు అందజేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద్భంగా మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, ఇతర అత్యవసర సమయాల్లోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హను బాయ్, కో ఆప్షన్ మెంబర్ బాబా షరీఫ్, డిసిసి కార్యదర్శి చింతల సాయిలు, యువజన కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణా రెడ్డి, వైద్యాధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 70 ఏళ్ల గుడిసె కూల్చివేత గ్రామస్తులు ఆందోళన



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా మెదక్ మండలం మాచారం గ్రామంలో సుమారు 70 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ గుడిసెను కూల్చివేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం, అసెస్‌మెంట్ నంబర్ 650తో ఉన్న ఈ ప్రభుత్వ గుడిసెను గతంలో గ్రామ కచేరీగా ఉపయోగించేవారని, అనంతరం గ్రామ ప్రజలు బస్‌స్టాండ్‌గా వినియోగించుకున్నారని తెలిపారు. గ్రామ చరిత్రకు, సామాజిక అవసరాలకు ప్రతీకగా నిలిచిన ఈ ప్రభుత్వ ఆస్తిని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయడం వల్ల గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గుడిసెతో తమ చిన్ననాటి జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయని, దానిని కూల్చివేయడం బాధాకరమని పేర్కొన్నారు.ధ్వంసమైన గుడిసెను తిరిగి పునర్నిర్మించాలని, గతంలో ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని అందువల్ల గ్రామస్తులు అందరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గుడిసె ను యథాతథంగా పునర్నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తప్పులు లేకుండా చేయాలి

*** జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలలో వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బి ఎల్ ఓ లను ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, గట్టుప్పల్ మండల కేంద్రంలో "సర్" కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.బిఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్ ను ప్రత్యక్షంగా పరిశీలించారు బిఎల్వోలు ఎన్యూమ రేషన్ ఫారాలు ఓటర్లకు ఇవ్వడం, వాటిలో వివరాల నమోదు ను తనిఖీ చేశారు. 2002లో ఓటరు వివరాలున్నట్లయితే ఇప్పుడు ఎన్యుమరేషన్ ఫారంలో ఎలాంటి వివరాలు నమోదు చేస్తున్నారు ? లేనట్లయితే ఎలాంటి వివరాలు పొందుపరచాలో అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ఇంటి యజమాని గుమ్మకొండ నర్సిరెడ్డి యాదిరెడ్డి తో మాట్లాడుతూ మీ ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయని? ఎంతమంది ఉన్నారని? ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇచ్చారా? వాటిని నింపారా? ఏ పోలింగ్ కేంద్రంలో మీకు ఓట్లు ఉన్నాయి? అని అడిగారు. ఒక కుటుంబం మొత్తం ఒక పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా చూడాలని, బిఎల్వోలు ఇల్లిల్లు సందర్శించే సమయంలోనే ఫామ్ 6, 8 వెంటబెట్టుకుని వెళ్లాలని చెప్పారు. ఒక ఓటరుకు రెండుచోట్ల ఓటు నమోదు ఉన్నట్లయితే ప్రస్తుతం తనకు ఓటు ఎక్కడ ఉండాలో ఓటరే నిర్ణయించుకోవాలని, లేనట్లయితే అధికారులే రికార్డుల ఆధారంగా ఒక చోట తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరికీ రెండుచోట్ల ఓటు హక్కు ఉండరాదని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో బిఎల్ఓ లకు సహకారం అందించాలని, ఈ విషయమై పంచాయతీ కార్యదర్శులు బిఎల్వోలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి తెలియజేయాలని ఎంపిడిఓ హిమబిందును ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపిన తర్వాత ఓటరు జాబితా ప్రదర్శన, కొత్త ఓటు నమోదు ,తప్పులను సరి చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని, అందువల్ల ఓటర్లు త్వరితగతిన వారి వివరాలను సమర్పించి ఎన్యుమరేషన్ ఫామ్స్ ప్రక్రియను పూర్తిచేసేలా సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్ లో ఏమైనా సందేహాలు ఉన్నాయా? అని అడిగారు. హైదరాబాదు నుండి గట్టుప్పల్ కు ఓటును ట్రాన్స్ఫర్ చేసుకోవడం గురించి వారు జిల్లా కలెక్టర్ తో సందేహాలను నివృత్తి చేసుకున్నార బి ఎల్ ఏ లు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దార్ రాములు ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, వెలమకన్నెలో రావుల సత్యం ఇంటి వద్ద ఎన్యుమరేషన్ జరుగుతుండగా అక్కడికి వెళ్లి ఇంట్లో ఎవరెవరు ఉంటారని? ఎంతమంది ఓటర్లు ఉన్నారని? అందరిదీ ఒకే పోలింగ్ కేంద్రంలోనే ఓటు ఉందా? అని అడిగారు. బిఎల్ఓ తో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇచ్చారని? ఇచ్చిన వారందరూ తిరిగి ఇచ్చారా? 100% ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్ పూర్తయిందా? ఇంకా ఎవరైనా మిగిలి ఉన్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కాగా తను అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తున్నానని తెలుపగా రెండు పనులను ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, అంతే కాకుండా తప్పులు లేకుండా ఫామ్స్ నింపాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, సర్పంచ్ ఎం .జగన్నాథం తదితరులు ఉన్నారు .

## విద్య తోనే మంచి భవిష్యత్ : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




జనగామ, ప్రజాస్ఫూర్తి : విద్యతోనే మంచి భవిష్యత్ కావున విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన పాఠశాల వాతా వరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం రఘునాథ పల్లి మండలం లోని కేజీబీవీ, ఖిలాషాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను ఆయన సందర్శించి విద్యా ప్రమాణాలు, పఠన సామర్థ్యాలు, పాఠశాల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ అకాడమీ తరగతులను ప్రారంభించిన కలెక్టర్, విద్యార్థులకు గణితంలో సులభమైన పద్ధతుల్లో కొన్ని లెక్కలను స్వయంగా బోధించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి, మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు. విద్యే మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించిన కలెక్టర్, ప్రతి విద్యార్థిలో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అన్ అకాడమీ తరగతులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠ శాల ఆవరణ, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, వంటశాల,మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు. వర్షా కాలం నేపథ్యంలో పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిశుభ్రత ను కాపాడాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన వంట విధానాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, గణిత, సైన్స్ ప్రయోగశాలల ను పరిశీలించిన కలెక్టర్, అన్ని విభాగా లు శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు విద్య తోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శాస్త్రీయ పరి శోధనల్లోనూ రాణించేలా పాఠశాలల్లో అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు.

## మర్రికుంట వద్ద గల సాగర్ ఎడమ కాలువపై వెంటనే బ్రిడ్జిని నిర్మించాలి

*** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ పై మర్రికుంట వద్ద ఆనాటి అవసరాలకు తగ్గట్టుగా బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జిపై నేడు ప్రయాణించడానికి ప్రయాణికులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వెంటనే ప్రభుత్వం నేటి అవసరాలకు తగ్గట్టుగా పెద్ద బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఈ రోజు సాగర్ కెనాల్ పై గల బ్రిడ్జి వద్ద రాష్ట్ర రోకో నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇరుకు వంతెన కారణంగా దశాబ్దాల కాలంగా ప్రయాణికులు ప్రయాణించడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఒక వాహనం మాత్రమే వెళ్లే విదంగా ఇరుకు బ్రిడ్జి వున్నదని, ఒక వాహనం వెళ్తే ఎదురుగా మళ్లీ ఒక వాహనం రావడం కుదరదని,చిన్న బండి కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ ఇరుకు వంతెన పై ప్రయాణించి అనేకమంది క్షతగాత్రులయ్యారని, ప్రమాదవశాత్తు కొంతమంది మరణించడం కూడా జరిగిందని అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోనే ఈ ఇరుకు వంతెన ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కొత్త బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్ రెడ్డి,ఆకుల శ్రీను,అంబటి గోవిందరెడ్డి,పంగా ఈదయ్య, యాట సైదులు, నందిపాటి కరుణాకర్, నందిపాటి చిన్న కాశయ్య,చింతకాయల కొండలు,తదితరులు పాల్గొన్నారు.

## గోదాల గంగ కుటుంబాన్ని పరామర్శించిన

*** కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా:మెదక్ పట్టణానికి చెందిన గోదాల గంగ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం వారి నివాసానికి వెళ్లి గోదాల బాలయ్య ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, నాయకులు గంగాధర్, పూసల సంతోష్,బుడ్డ రాజు, సిద్దిరాములు తదితరులు ఉన్నారు.

## దేశంలోనే తొలిసారి.. ఉస్మానియాలో రోగికి ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి



హైదరాబాద్: ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు మరో ఘనత సాధించారు. దేశంలోనే తొలిసారి ఒకేసారి, ఒకే రోగికి ఐదు అవయవాలను విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. సిరిసిల్లకు చెందిన యువ ఇంజినీర్‌కు జీర్ణాశయం, డ్యుడెనమ్ (ఆంత్రమూలం), ప్యాంక్రియాసిస్, చిన్నపేగు, పెద్ద పేగు అవయవాలను ఒకేసారి మార్పిడి చేశారు. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్ర చికిత్స దాదాపు 36గంటలపాటు కొనసాగింది. ఉస్మానియా వైద్య బృందాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. దేశంలోనే తొలిసారి ఈ తరహా శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగ ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేసిన వైద్యులు, అనస్థీషియా, నర్సింగ్, క్రిటికల్ కేర్, తదితర సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక, ప్రపంచస్థాయి వైద్య సేవలందుతున్నాయనడానికి ఉస్మానియా వైద్యుల ఘనతే నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యున్నత వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో 77 కుటుంబాలకు రూ.22.36 లక్షల ఆర్థిక సాయం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో బుధవారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలో 26, మొగుళ్లపల్లి మండలంలో 30, టేకుమట్ల మండలంలో 21 మందికి కలిపి మొత్తం 77 మంది లబ్ధిదారులకు రూ.22,36,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద కుటుంబాలకు అత్యవసర వైద్య అవసరాల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీల ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య చికిత్స అవసరమైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అవసరమైన సహాయం పొందాలని సూచించారు.భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంఆర్ఐ, సీటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఆసుపత్రిలో పరిశుభ్రతతో పాటు వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అధిక విలువ..

**- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చిట్టిబాబు**



అందోలు, ప్రజాస్ఫూర్తి:ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, పవిత్రమైనదని జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఎ.చిట్టిబాబు అన్నారు. అందోలు -జోగిపేట మంగళవారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో బీఎల్ఓలు సర్‌లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా పవిత్రమైనదని, అర్హత కలిగిన వారందరు ఓటుహక్కును పొందాలన్నారు. ఓటు హక్కు ఉంది కదా మళ్లీ ఎందుకు నమోదు చేసుకోవాలన్న భ్రమలో ఉన్నందున వారిని చైతన్య పరిచేందుకే వార్డుల వారిగా ఓటర్లను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అతి విలువైనదన్న విషయాన్న ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకే ఓటుహక్కుయని జాతీయ ఎన్నికల కమిషన్ బీఎల్ఓల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని ఓటర్ల తప్పనిసరిగా వారికి సహకరించాలన్నారు. ఓటు హక్కు అనేది దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారితో పాటు ఇదివరకు ఓటు హక్కును కలిగి ఉన్న వారు కూడా ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఫామ్‌ను నింపాలని వారు సూచించారు. ఫామ్ నింపడంలో ఏమైనా సందేహాలుంటే ఓటర్లకు నివృత్తి చేయాలని బీఎల్‌వోలను వారు సూచించారు. మున్సిపల్ కో అప్షన్ సభ్యుడు జీషాన్, అత్మకమిటీ డైరెక్టర్ ఎండీ. ఖలీద్, బీఎల్‌వో స్వరూప, నాయకులు ఆద్దుతో పాటు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్‌లో మరో ఎలక్ట్రిక్ బస్సులో మంటలు




కరీంనగర్ నేర వార్తలు: కరీంనగర్ రెండో డిపోలో ప్రమాదం చోటుచేసుకుంది. పార్కింగ్ చేసిన ఎలక్ట్రికల్ ఎక్స్‌ప్రెస్ బస్సులో మంటలు చెలరేగాయి. దీంతో బస్సు దగ్ధమైంది. ఈ ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ఇది మూడో ప్రమాదం కావడం గమనార్హం. ఇటీవల తిమ్మాపూర్ సమీపంలో జరిగిన ఎలక్ట్రిక్ బస్సు దగ్ధంపై జేబీఎం నిపుణుల బృందం ఎటూ తేల్చలేదు. దీంతో తాత్కాలికంగా ఎలక్ట్రికల్ బస్సుల ఆపరేషన్స్‌ను నిలిపివేశారు. నిపుణుల బృందం వచ్చి పరిశీలించాక అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

## కేసీఆర్ గొప్పగా పాలిస్తే ప్రజలు ఎందుకు ఓడించారు? : జూపల్లి



హైదరాబాద్: కేసీఆర్ గొప్పగా పరిపాలిస్తే ప్రజలు ఎందుకు ఓడించారని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ధనిక రాష్ట్రాన్ని ఆయన అప్పుల పాల్జేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు చేసిన నేపథ్యంలో జూపల్లి స్పందించారు. కేసీఆర్ చేసిన అప్పులపై శాసనసభలో లెక్కలతో సహా రుజువు చేశామన్నారు. రాష్ట్ర ప్రజల జేబులకు చిల్లు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో తీసుకున్న అప్పు ఎవరు కడతారని జూపల్లి ప్రశ్నించారు. ఇదే అంశాన్ని శాసనసభలో అడిగితే ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పలేదన్నారు.

# సామూహిక రోగనిరోధక శక్తి టీకాలువల్లే సాధ్యం

* **టీకా నివారణ వ్యాధుల ముందస్తు నివారణపై సమావేశం**
* **జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గణేశ్వర్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో బుధవారం టీకా నివారణ వ్యాధుల ముందస్తు నివారణపై ప్రభుత్వ , ప్రైవేట్ విన్న పిల్లల వైద్యులు, ఫీజీషియన్స్ , చర్మవ్యాధి నిపుణులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా వ్యాధుల నిఘా అధికారి డా. నవ్య, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా. జయ శ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీకాల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు.అని వ్యక్తిగత రోగ నిరోధకశక్తితో పాటు జనాభాలో అధిక శాతం మందికి టీకాలు వేసినప్పుడుసామూహిక రోగనిరోధక శక్తి (హర్డ్ ఇమ్మ్యూనిటీ ) పెరగడం వల్ల వ్యాధులు నియంత్రణలో వుంటాయని, తెలిపారు.టీకాలు వేసుకోని వారికి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం వున్నందున వారికి కూడా తక్షణమే టీకాలు వేయాలని తద్వారా వ్యాధులు ఒకరి నుండి ఒకరికి సోకకుండా నివారించవచ్చని, టీకాలు ప్రభావవంతంగా , సురక్షితంగా ఆరోగ్యాన్ని కాపాడుతాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లలకు వెంటనే టీకాలు వేసి వారిని కాపాడాలని, వర్షాకాలంలో ముఖ్యంగా పిల్లలకు అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశం వున్నందున క్రమం తప్పకుండా టీకాలు సిఫారస్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు .ప్రోగ్రాం ఆఫీసర్ డా.నవ్య మాట్లాడుతూ ఎవరికైనా ఏ.ఎఫ్.పి (తీవ్రమైన ఫ్లాసిడ్ పక్షవాతం), ఎం.ఆర్ (మీజిల్స్, రుబెల్లా), డి.పి.టి (డిఫ్తీరియా, పెర్టుసిస్, నియోనాటల్ టెటానస్) మొదలైన వ్యాధులకు సంభందించిన లక్షణాలు కనిపించినచో టీకాల ద్వారా నివారించే కేసులను సకాలంలో చిన్న పిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్స్ గుర్తించి జిల్లా అధికారికి వెంటనే రిపోర్టులను పంపించాలనితెలిపారు. జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ఏ.ఈ.ఎఫ్.ఐ ( అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్మ్యునైజేషన్) సంభవించినట్లయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని,అనుమానిత ఏ.ఎఫ్.పి( అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలసిస్) కేసులు, డి.పి.టి కేసులను గుర్తించినప్పుడు వెంటనే రిపోర్ట్ చేయాలని , ప్రతి సోమవారం H002 ఫారంను క్రమం తప్పకుండా పంపించాలని, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిడేమాలజిస్ట్ నవ్యప్రియ , ఐ.డి.ఎస్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




జనగామ,ప్రజాస్ఫూర్తి : జాతీయ వైద్యు ల దినోత్సవాన్ని పురస్కరించుకుని భా రతీయ వైద్యుల సంఘం జిల్లా శాఖ ఆ ధ్వర్యం లో బుధవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. సమాజ సేవా దృక్పథం తో నిర్వహించిన శిబిరంలో 25 యూని ట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధికి అందజేశారు. ఐఎంఏ జనగా మ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె.బాలాజీ, కార్యదర్శి డాక్టర్ ఎ.శ్రీకాంత్ నాయక త్వం లో జరిగిన ఈ కార్యక్రమంలో సీని యర్ వైద్యులు డాక్టర్లు డి.లవ కుమార్ రెడ్డి సిహెచ్.రాజమౌళి, లక్ష్మీనారాయణ నాయక్ కరుణాకర్ రాజు,దివ్య పాల్గొ న్నారు. రక్తదాన శిబిరంలో డాక్టర్లు జె. బాలాజీ ఎ.శ్రీకాంత్, రంజిత్, స్వప్న రా థోడ్ రాజిని, విఘ్నశ్రీ, దివ్య, గోపిచంద్, సృజన్‌తో పాటు పలువురు ఐఎంఏ స భ్య వైద్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సామా జిక సేవకులు కన్న పరశురాములు, కృ ష్ణజీవన్ బజాజ్, లయన్స్ క్లబ్ సూర్య సభ్యులు పాల్గొని శిబిరానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జె. బాలాజీ మాట్లాడుతూ, వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిం చడం ప్రతి వైద్యుని కర్తవ్యమని, అవస రమైన ప్రతి సందర్భంలో ఐఎంఏ సమా జసేవలో ముందుంటుందని పేర్కొన్నా రు. కార్యక్రమం విజయవంతానికి సహ కరించిన వైద్యులు, స్వచ్ఛంద రక్తదాత లు, లయన్స్ క్లబ్ సభ్యులు, భాగస్వా ములందరికీ ఆయన కృతజ్ఞతలు తెలి పారు.

# జింఖానా క్లబ్ ఖాళీ చేయాల్సిందే.. కేంద్రం నోటీసులు



జింఖానా క్లబ్‌ను ఖాళీ చేయాల్సిందేనని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఎవిక్షన్ నోటీసులు పంపింది. దేశ రాజధానిలో అత్యంత సున్నితమైన ప్రాంతంలో ఉన్న ఈ స్థలాన్ని భద్రత, రక్షణ మౌలిక సదుపాయాలు, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తామని పేర్కొంటూ.. క్లబ్‌ను ఖాళీ చేయించాలని ఆదేశించింది. 1971 నాటి చట్టం ప్రకారం.. ఇది ప్రభుత్వ ఆస్తేనని వెల్లడించింది. 1928లో అప్పటి ఇంపీరియల్ దిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్‌కు (ప్రస్తుతం దిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్) ఈ స్థలాన్ని శాశ్వత లీజుపై ఇచ్చారు. అయితే లీజ్ ఒప్పందంలోని క్లాజ్ 4 ప్రకారం ప్రజా ప్రయోజనం కోసం అవసరమైతే భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉందని కేంద్రం తన తాజా నోటీసుల్లో తెలిపింది. ఆ క్లాజ్‌ను అమలు చేస్తూ.. లీజును రద్దు చేసిన తర్వాత కూడా స్థలాన్ని ఖాళీ చేయకపోవడం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఇది ఆక్రమణ కిందకే వస్తుందని పేర్కొంది. ఈ క్లబ్‌ను తమకు అప్పగించాలని కేంద్రం ఇదివరకే ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వం నిర్ణయాన్ని జింఖానా క్లబ్ దిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుండానే.. న్యాయస్థానం తదుపరి విచారణను జులై 7వ తేదీకి వాయిదా వేసింది.

# ఆ టెట్ పేపర్ ఎక్కడ ప్రింట్ అయ్యిందో.. విద్యాశాఖ మంత్రికే తెలియదట..!



మహారాష్ట్రలో టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TET) ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంపై తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ అధికార భాజపా నేత కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు ఆ ప్రశ్నపత్రాలు ఎక్కడ ప్రింట్ చేశారనే విషయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రికే తెలియదని చెప్పారు. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా అంగీకరించినట్లు భాజపా సీనియర్ నేత, మాజీ మంత్రి సుధీర్ ముంగంటివార్ వెల్లడించారు. ఇది విద్యాశాఖ పనితీరు లోపాలను ఎత్తిచూపుతోందన్నారు. మహారాష్ట్రలో జూన్ 28న టెట్ పరీక్ష జరగాల్సి ఉండగా.. ప్రశ్నపత్నం లీకైనట్లు ఒకరోజు ముందుగానే ఆరోపణలు రావడంతో ఆ పరీక్షను వాయిదా వేశారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. పరీక్షలను సక్రమంగా నిర్వహించడంపై దృష్టి పెట్టకుండా రాజకీయ పార్టీలను చీల్చడంలో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నిమగ్నమైందని ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై అసెంబ్లీలో ఇటీవల చర్చ జరగ్గా.. భాజపా నేత సుధీర్ ముంగంటివార్ కూడా సొంత ప్రభుత్వంపై ప్రశ్నలు కురిపించారు. శివసేన నేత దాదాజీ భూసే మంత్రిత్వ శాఖపైనా విమర్శలు గుప్పించారు. "టెట్ ప్రశ్నపత్రాలు ఆగ్రాలో ప్రింట్ అవుతున్న విషయం తనకు తెలియదని విద్యాశాఖ మంత్రి (దాదాజీ భూసే) నాతో వ్యక్తిగతంగా చెప్పారు. అధికారులు ఎప్పుడూ ఆ వివరాలు చెప్పలేదని ఆయన అంగీకరించారు " అని ముంగంటివార్ వెల్లడించారు. ఇకనుంచి ప్రశ్నపత్రం స్థానికంగానే తయారు చేస్తామని మంత్రి చెబుతున్నప్పటికీ.. విద్యాశాఖలో లోపాలను ఈ వ్యవహారం తేటతెల్లం చేసిందన్నారు.

# అయోధ్య విరాళాల చోరీ.. కుంభమేళా సమయంలోనే భారీగా మిస్సింగ్

అయోధ్య విరాళాల చోరీ కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. గతేడాది ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళా సమయంలోనే రామ మందిరంలో అధిక మొత్తంలో చోరీ జరిగినట్లు తెలిపారు. కుంభమేళాకు వచ్చిన కోట్లాది మంది భక్తులు అయోధ్య రామ మందిరాన్ని కూడా సందర్శించారని, ఆ సమయంలో ఆలయానికి భారీ మొత్తంలో కానుకలు, విరాళాలు వచ్చాయని పేర్కొన్నారు. ఇదే అదునుగా భావించిన నిందితులు కానుకల నుంచి కోట్ల రూపాయలు మాయం చేశారన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 8 మందిని అరెస్ట్ చేశామని పోలీసులు పేర్కొన్నారు. వారిలో లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రా అనే బావమరుదులు అత్యధిక మొత్తంలో నగదు దొంగిలించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితుల ఆర్థిక లావాదేవీలు, ఆస్తులు పరిశీలించడానికి ఆదాయపు పన్ను శాఖ, ఈడీ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కుట్రలో కొంతమంది ఎస్‌బీఐ ఉద్యోగుల పాత్ర కూడా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. నిందితులు బ్యాంక్ సిబ్బందితో కుమ్మక్కై డబ్బును అక్రమంగా తరలించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నట్లు తెలిపారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.



# టాలీవుడ్‌కు మహిమ

తమిళ, మలయాళ చిత్రాల్లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కేరళ భామ మహిమా నంబియార్ టాలీవుడ్‌లో అడుగుపెట్టనుంది. యంగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా రూపొందనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికైంది. కోన వెంకట్ సమర్పణలో జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్నది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. శ్రీవిష్ణు-మహిమా కాంబినేషన్ కొత్తగా ఉండడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేరళలోని కాసరగోడ్‌కు చెందిన మహిమా బాలనటిగా సినీ ప్రయాణం ప్రారంభించింది. తమిళ చిత్రం సాట్టైతో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. కుట్రమ్ 23, మగము, చంద్రముఖి-2', రత్తం, 800 వంటి చిత్రాల్లో నటించి ప్రశంసలు అందుకుంది. మలయాళంలో ఆర్‌డీఎక్స్, జై గణేశ్, బ్రోమాన్స్ సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించింది. నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్న మహిమా.. తొలి తెలుగు సినిమాతో ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో ఆసక్తిగా మారింది.





# రక్తం కారేలా కొట్టా!

## లైంగిక వేధింపులపై కయాదు కామెంట్స్..

యంగ్ హీరోయిన్ కయాదు లోహర్ తన స్కూల్ రోజుల్లో ఎదుర్కొన్న లైంగిక వేధింపులను వెల్లడించింది. పదో తరగతి చదువుతున్న సమయంలో ఓ యువకుడు పదేపదే వేధించాడని, రెండుసార్లు హెచ్చరించినా ప్రవర్తన మార్చుకోకపోవడంతో ఆగ్రహించి రాయితో కొట్టానని చెప్పింది. తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తినే అయినప్పటికీ, తన ఆత్మగౌరవానికి భంగం కలిగితే మౌనంగా ఉండబోనని స్పష్టం చేసింది. హింసను సమర్థించనప్పటికీ, అప్పటి పరిస్థితులు తనను అలా స్పందించేలా చేశాయని పేర్కొంది. ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా, పలువురు నెటిజన్లు ఆమె ధైర్యాన్ని ప్రశంసిస్తున్నారు. కయాదు సినిమాల విషయానికి వస్తే సౌత్‌లో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నది. తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ చిత్రం ఇదయం మురళీ ఈ నెల 10న విడుదల కానుంది. అలాగే, ఇమ్మోర్టల్ 23న విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగులో నాని సరసన 'ప్యారడైజ్'లో నటిస్తుండగా.. మంజనత్తి, ఐ యామ్ గేమ్ చిత్రాలతో పాటు సూర్య-టీజే జ్ఞానవేల్ కాంబోలో హోంబలే ఫిల్మ్స్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ ప్రాజెక్ట్‌లోనూ నటించనుంది.

# మీనా కుమారిగా కియారా?

బాలీవుడ్ దిగ్గజ నటి మీనా కుమారి జీవితకథ ఆధారంగా దర్శకుడు సిద్ధార్థ్ పీ మల్హోత్రా తెరకెక్కిస్తున్న 'కమల్ ఔర్ మీనా' బయోపిక్‌పై ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో మీనా కుమారి పాత్రను కియారా అద్వానీని ఎంపిక చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఇప్పటివరకు హీరో యిన్‌ను తీసుకోలేదని, ప్రస్తుతం ఎంపిక జరుతోందన్నారు. ఇక ఈ బయోపిక్‌ని మీనా కుమారి, కమల్ అమ్రోహి రాసుకున్న వేలాది ప్రేమలేఖలు, వ్యక్తిగత డైరీలు ఆధారంగా చిత్రీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రేమ, వివాహ జీవితం, వ్యక్తిగత జీవితంలోని ఎన్నో తెలియని కోణాలను ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. మీనాకుమారి ప్రేమ విషయానికి వస్తే.. 1951లో జరిగిన కారు ప్రమాదం తర్వాత కమల్ అమ్రోహితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారి వివాహానికి దారితీసింది. 1972లో విడుదలైన 'పాకీజా' ఆమె కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచిన చిత్రం. ఈ మూవీ రిలీజ్ తర్వాత అదే ఏడాది 38 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆమె జీవితాన్ని వెండితెరపై ఎలా చూపించనున్నారనే ఆసక్తి ఇప్పుడు బాలీవుడ్‌లో నెలకొంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.